# 13

## సంఘము :

# దాని పెద్దలు, వారి యోగ్యతలు

### యోగ్యతలు పట్టీలో వేయబడ్డాయి

| **నిరాకరణ తెలిపెడు గుర్తులు** | **లేఖన భాగం** | **అర్థం** |
|---|---|---|
| జగడమాడనివాడు | 1 తిమోతి 3:3 | కలహించువాడు కాక |
| ధనాపేక్ష లేనివాడును (హీనమైన లాభానికిపాల్పడనివాడు) | 1 తిమోతి 3:3; తీతు 1:7 | డబ్బుపై ఆశలేనివాడు (అత్యాశతో లాభాలను ఆర్జించువాడుకాక) |
| కొట్టువాడు కాక | 1 తిమోతి 3:3; తీతు 1:7 | తిరుగుబాటుదారుడు |
| క్రొత్తగా చేరినవాడు కాని | 1 తిమోతి 3:6 | క్రొత్తగా క్రైస్తవుడైనవాడు కాక |
| మద్యపాని కాని | 1 తిమోతి 3:3; తీతు 1:7 | మద్యపానానికి అలవాడుపడినవాడు కాక |
| స్వేచ్ఛాపరుడు కాక | తీతు 1:7 | తన యిష్టాన్ని నెరవేర్చుకునేవాడు కాక |
| త్వరగా కోపపడక | తీతు 1:7 | సులభముగా కోపము చెందని |
| **నిశ్చయమైన గురుతులు** | | |
| బోధింపతగినవాడు | 1 తిమోతి 3:2 | ఉపదేశింప సామర్థ్యము, సిద్ధపాటు గలవాడు |
| నిందారహితుడు | 1 తిమోతి 3:2; తీతు 1:6 | అతనికి విరోధంగా ఏదియు నిరూపింపబడదు |
| సాత్వికుడు | 1 తిమోతి 3:3 | ఓర్పుగలవాడు, సహించువాడు |
| అతిథిప్రియుడు | 1 తిమోతి 3:2 | ఎరుగనివారిని ప్రేమించువాడు |

| | | |
|---|---|---|
| వెలుపటివారిచేత మంచిపేరు గలవాడు | 1 తిమోతి 3:7 | లోకస్థుల గౌరవాన్ని పొందగలవాడు |
| విశ్వాసులైన పిల్లలుగలవాడు | తీతు 1:6 | నమ్మదగిన పిల్లలు గలవాడు |
| నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టినవాడు | 1 తిమోతి 3:2 | వాక్యమునకు నమ్మకమైనవాడు |
| పవిత్రుడు | తీతు 1:8 | హృదయంలో, జీవితంలో పవిత్రతగలవాడు |
| ఏకపత్నీ పురుషుడు | 1 తిమోతి 3:2; తీతు 1:6 | బహు భార్యత్వము లేనివాడు |
| నీతిమంతుడు | తీతు 1:8 | తన చర్యలలో యథార్థవర్తనుడు |
| సజ్జనప్రియుడు | తీతు 1:8 | మంచివాటిని, మంచి మనుష్యులను వెదకు |
| మర్యాదస్థుడు | 1 తిమోతి 3:2 | మంచి ప్రవర్తన – మర్యాదగల |
| తన యింటిని బాగుగా ఏలువాడు (విధేయులగు పిల్లలుగలవాడు) | 1 తిమోతి 3:4; తీతు 1:6 | ఇంటివారిని క్రమములో నడిపించువాడు |
| ఆశానిగ్రహముగలవాడు | తీతు 1:8 | అహమును అదుపులో ఉంచుకొనువాడు |
| స్వస్థబుద్ధిగలవాడు | 1 తిమోతి 3:2 | ఆరోగ్యమైన మనస్సు గలవాడు – వివేకి |
| మితానుభవుడు | తీతు 1:8 | తనను తాను ఉపేక్షించుకొనువాడు |
| జాగ్రత్తగలవాడు (ఇంగ్లీషు) | 1 తిమోతి 3:2 | జాగ్రత్తగా చూచుకొనువాడు |
| నిందపాలు కానివాడు | 1 తిమోతి 3:7 | తిరస్కారం కానివాడు |

## ఆలోచింపవలసిన సంగతులు

1. పెద్దల యోగ్యతలలో నిరాకరణ తెలిపెడు గురుతులు ఎన్ని ఉన్నాయి?
2. వారి యోగ్యతలలో ఎన్ని నిశ్చయమైన గురుతులున్నాయి?
3. డబ్బుతో తనకున్న బాంధవ్యాన్ని ఏ గురుతు సూచిస్తుంది?
4. తన యింటివారికి సంబంధించిన గురుతులను పేర్కొనుము.

5. వెలుపటివారి విషయంలో – ఎలాటి గుణగణాలు కలిగియుండాలి?
6. దేవుని వాక్యం పట్ల ఏ గురుతు కలిగియుండాలి?
7. ఆశానిగ్రహం విషయంలో ఉండవలసిన గురుతులను పేర్కొనుము.
8. ఆరోగ్యకరమైన తీర్మానానికి సంబంధించిన గురుతులేవి?
9. భావంలో ఒకదానిని మరి ఒకటి కప్పే గురుతులేవి.
10. "నిందారహితుడు" అంటే పాపం లేనివాడని భావమా?
11. ఈ గురుతులన్నింటిని పెద్ద సంపూర్ణమైన భావంలోనా, లేక సంబంధంగల వాటిలా కలిగియుండవలెనా?
    ఎ. పరిపూర్ణమైన భావంలో వీటన్నిటిని కలిగియున్న పెద్దను నీవు ఎరుగుదువా?
    బి. సంబంధంగల భావంలో వీటన్నిటిని కలిగియున్న పెద్దను నీవు ఎరుగుదువా?
12. ఒక్కడే వ్యక్తి పెద్దయై ఉండవచ్చునా?
13. పిల్లలు లేనివాడు పెద్దయై ఉండవచ్చునా?
14. క్రైస్తవులు కాని పిల్లలుగలవాడు పెద్దయై ఉండవచ్చునా?
15. సాధ్యమైతే, ప్రతి క్రైస్తవుడు పెద్దయై ఉండగోరవచ్చునా?
16. అలాగైతే, పెద్ద తక్కినవారికంటే వేటిలో అధిగమించియుండాలి?
17. లేఖనానుసారమైన పెద్దలచేత "వెలుపటివారు" ఎలా ప్రభావితం చేయబడతారు?
18. లేఖనానుసారం కాని పెద్దలచేత వెలుపటివారు ఎలా ప్రభావితం చేయబడతారు.
19. పెద్ద ఒక సాధారణమైన త్రాగుబోతైయుండవచ్చా? "మితానుభవుడు" అనే మాటకు అర్థం అదేనా?
20. పెద్ద సినిమాలకు వెళ్లుతుండవచ్చా (తీతు 2:7, 8)? అతడు కుస్తీ పోటీలకు, నాట్యాలకు, లేక త్రాగుడు స్థలాలకు వెళ్లవచ్చా (1 థెస్స. 5:22)?

# 14

## సంఘము :

# దాని పెద్దలు ఎలా చేయబడతారు, దించబడతారు

### పెద్దలు ఎలా చేయబడతారు

**1. సంఘం "లో" సంఘం "పైని" నిజంగా పెద్దలను చేసేదెవరు (అపొ. 20:28)?**

**2. పెద్దల యోగ్యతలను బయలుపరచిందెవరు (యోహాను 16:13)?**

ఎ. పరిశుద్ధాత్మ నిజంగా పెద్దలను తయారు చేస్తాడా లేక యోగ్యతలను తెలుపుతాడా?

బి. పెద్దలకు కావలసిన యోగ్యతలేవి? (13వ పాఠంలోని పట్టికను చూడు.)

సి. యోగ్యతలు ఎలా సాధింపబడతాయి (2 తిమోతి 2:15; 1 తీతు 3:1)?

### ఏరుకోవటం

**1. మొదట పరిచారకులను ఏరుకోవటంలో యోగ్యతలను సూచించినదెవరు (అపొ. 6:2, 3)?**

తిరిగి తన వంతులో వారిని ఏరి ఎత్తుకొన్నదెవరు (అపొ. 6:5, 6)?

ఎ. అవసరతకు ఆ "జన సమూహం" ఎలా స్పందించింది (అపొ. 6:5)?

బి. పెద్దలను ఏరి ఎత్తుకొనడంలో ఈ పద్ధతి జ్ఞానయుక్తంగా ఉండదా?

సి. పెద్దలను ఏరుకోవటంలో సంఘమంతటికి ప్రమేయముండదా? అలాటి మనుష్యులు కన్పించినప్పుడు, అట్టివారిని ఏర్పరచుకొనకూడదా?

డి. తమ్మును పై విచారణ చేసేవారిని ఏర్పరచుకొనడంలో పై విచారణ చేయబడువారికి అవకాశముండదా?

**2. పెద్దలను ఏరుకొనడంలో ఏమి జరుగకూడదు?**

ఎ. ఆ పదవిని ఆశించేవారు స్థానిక సంఘంలో ఓటుకై వేడుకోవచ్చా (రోమా 12:10ఎ)? ఘనత విషయంలో ఒకనిపట్ల మరియొకడు ఎట్టి భావం గలవాడైయుండాలి (రోమా 12:10బి)?

బి. పెద్దలను ఏర్పరచుకొనడాన్ని స్థానిక సువార్తికుడు తన స్వాధీనంలో ఉంచుకోవచ్చా (1 తిమోతి 4:12)?

సి. ఒకడు "వెళ్లడమో" లేక "నిలిచియుండడమో" తీర్మానించడానికి పెద్దలను ఏరుకొనవచ్చునా? సువార్తికుడు "ఉండడమా" లేక "వెళ్లడమా" అనేదాన్ని

తీర్మానించడానికి పెద్దలను ఏరుకోవాలా?

## నియమింపబడుట

1. **మనుష్యులు పరిచారకులను ఏరి ఎత్తికొన్నమీదట, అపొస్తలులు ఏమి చేశారు (అపొ. 6:6)?**
   ఇప్పుడు సంఘము మనుష్యులను ఏరి ఎత్తుకొన్న తరువాత, ఏమి చేయాలి?
   ఎ. ఏరి ఎత్తికొనడం, నియమింపబడడం జరుగలేదా?
   బి. పెద్దలను ఏర్పరచుకొనడం కూడా అదే పద్ధతిని అనుసరించకూడదా?
2. **సంఘాలు స్థాపింపబడిన మీదట పౌలు, సీలలు ఏమి చేశారు (అపొ. 14:23)?**
3. **క్రేతులో తీతు ఎందుకు విడిచిపెట్టబడ్డాడు (తీతు 1:5)?**
   ఎ. పెద్దలు నియమింపబడ్డారని ఈ లేఖన భాగాలన్నీ చూపించడం లేదా?
   బి. ఎంత పవిత్రతతో పెద్దలు ఏరికోబడి నియమింపబడాలి (కొలస్సీ. 3:17)? పౌలు యొక్క విన్నపాన్ని మనోపాఠం చేయుము (ఫిలిప్పీ. 4:9). ఆది సంఘంలో పెద్దల నియామక పద్ధతి చర్చింపదగింది, కాని దాని పవిత్రత, అప్పుడు – యిప్పుడు కూడా ప్రశ్నింపబడకూడనిది.
   సి. పెద్దలను ఏర్పరచడంలో సువార్తికుడు ఎందుకు జాగ్రత్తగా ఉండాలి (1 తిమోతి 5:22)? పెద్దలను ఏరి తీసికొనడంలో సువార్తికుడు ఎలా సహాయపడవచ్చు? అతని పని దేనిచే దాని స్వభావాన్ని తెలుపుతుంది (తీతు 2:7, 8)?
4. **పెద్దలను పరిచారకులను నియమించేదెవరు (అపొ. 6:6; 14:23; తీతు 1:5)?**
   ఎ. ఏరి ఎత్తికొని, నియమింపబడకుండ ఎవడైనా పెద్ద పదవిని తీసికొనవచ్చా?
   బి. ఏరి ఎత్తికొని, నియమింపబడకుండ, ఆ యోగ్యతలు గలవారందరు పెద్దలుగా పని చేయవచ్చా?
   అలాగైతే, ఏరి ఎత్తికొనడం, నియమించడం ఎందుకో?
   సి. అలాగైతే, ఒకడు పెద్దగా ఎప్పుడు పని చేయాలి (తీతు 1:5)?

## పెద్దలు ఎలా దించబడతారు

1. **పెద్ద, పెద్ద యొక్క పనిని జరిగించకుంటే, అతనిని అలా పెద్దగా ఆలోచన చేయాలా?**
2. **పెద్దను ఎప్పుడు తొలిగించాలి?** తనకు అప్పగింపబడిన నమ్మకత్వాన్ని నమ్మకంగా నిలబెట్టుకోలేనప్పుడు.
3. **సంఘంలో పని చేయకుండ అతడు తన యోగ్యతను ఎప్పుడు కోల్పోతాడు?** తన సోమరితనంవలన, లేక ప్రశ్నార్థకమైన తన ప్రవర్తనవలన. అప్పుడు అతడు తొలిగింపబడాలి.
   ఎ. "ఒకప్పుడు పెద్దగా ఉంటే, ఎల్లప్పుడు పెద్దగా ఉన్నట్టేనా?"
   బి. "ఒకప్పుడు క్రైస్తవుడైయుంటే, ఎల్లప్పుడు క్రైస్తవుడుగా ఉన్నట్టేనా?"

**4. యోగ్యతలు కోల్పోయిన పెద్దను తొలగించడంలో ఎవరికి భాగం ఉండాలి?**

తనను ఏరి ఎత్తుకొని, నియమించుకున్నవారికి – ప్రస్తుతపు పెద్దలచే నడిపింపబడి.

**5. పెద్దల యొక్క స్థానమేమి (1 తిమోతి 3:1)?**

ఎ. ఒకని అధికార పూర్వకమైన బాధ్యతలకు రాజీనామా చేయకపోవచ్చునా?

బి. అలాటివాడు ఎప్పుడు రాజీనామా చేయవలసియుంటుంది?

# 15

## సంఘము :

# దాని పెద్దలు, వారి బాధ్యతలు

### స్వయం – క్రమశిక్షణ

**1. “జాగ్రత్తపడుడని” పౌలు ఎవరిని గూర్చి అన్నాడు (అపొ. 20:28)?**

ఎ. 2 కొరింథీ. 13:5లో ఈ సూత్రం ఎలా చెప్పబడింది?

బి. ఇతరులను రక్షించడానికి ముందుగా ఏ రెండు కార్యాలు జరగాలి (1 తిమోతి 4:16)?

సి. ఎవరి యిల్లు ముందుగా పాలించబడాలి (1 తిమోతి 3:4, 5)?

### ఇతరులపై కావలి కాయు – సంఘం

**1. ఈ జాగరూకత ఎవరిపై విస్తరింపజేయాలి (అపొ. 20:28)?**

ఎ. సంఘము “మందై”నప్పుడు పెద్దలు ఏమైయుంటారు?

బి. దేవుని యింటిలో రెండు హోదాల కాపరులను పేర్కొనుము (1 పేతురు 5:4).

**2. 1 పేతురు 5:2లోని పదముల మొదటి అమరిక, కావలి కాయడంలో తరువాత మెట్టునిస్తుంది. అదేమి?**

ఎ. “మందను కాయుట” అంటే అర్థమేమి?

బి. “దేవుని మందను మేపుటలో” ఉన్న ఆరు సంగతులను పేర్కొనుము (1 థెస్స. 5:14, 15).

**3. పెద్దలు దేనిపై “కాయువారైయుండాలి” (హెబ్రీ. 13:17)?**

ఎ. అలా వారు ఎందుకు కాయాలి? రెండు కారణాలిమ్ము (హెబ్రీ. 13:17).

బి. పెద్దలు మందను ఎరుగవలసిన అవసరం లేదా? అక్కడ ఎందరున్నారు? వారెవరో పెద్దలు ఎరుగనవసరం లేదా? వారు ఎంతమంది? వారు ఎలాగున్నారు? ఎక్కడ నివసిస్తున్నారు?

సి. ప్రాచీన కాపరులు తమ మందలను ఎంతగా ఎరిగినవారైయున్నారు (యోహాను 10:3)? తిరిగి, ఎంత బాగుగా గొర్రెలు తమ కాపరిని ఎరిగినవై ఉంటాయి (యోహాను 10:4, 5)?

### ఆత్మ సంబంధమైన భోజనమును ఇచ్చువారైయుంటారు

**1. దేవుని మందను పెద్దలు ఎలా పోషింపవలసినవారైయుంటారు (అపొ. 20:28)?**

ఎ. క్రీస్తునందున్న శిశువులకు ఏమి యివ్వాలి (1 పేతురు 2:2)? వారిని అలా ఎందుకు పోషించాలి (హెబ్రీ. 5:13)? కొరింథీయులలో పౌలు కొందరిని అలా ఎందుకు పెంచాడు (1 కొరింథీ. 3:2, 3)?

బి. వయస్సు వచ్చినవారికి ఏమి యివ్వాలి (హెబ్రీ. 5:14)?

**2. పెద్దలు వాక్యమను పాలను, బలమైన ఆహారమును యివ్వవలసినది ఎట్లు (1 థెస్స. 5:14, 15)?**

**3. మంద యొక్క "రక్తము విషయమై" పెద్దలు నిర్దోషులైయుండేదెప్పుడు (అపొ. 20:26, 27)?**

ఎ. వారు దేనిని గట్టిగా చేపట్టువారైయుండాలి (1 తిమోతి 3:9)?

బి. పెద్దలే ఉపదేశమంతటిని చేయవలసిన అవసరముందా (ఎఫెసీ. 4:11బి)? జ్ఞానయుక్తంగాను, విజయవంతంగాను దానిని జరిగించడానికి యితరులను ఏరి తీసికొనకూడదా?

సి. ఎవరి పై విచారణ క్రింద సమస్త ఉపదేశము ప్రకటన జరగాలి? స్థానిక ప్రసంగాల్లోను, సువార్త కూడికలలోను ఎవరు నడిపించవలసి ఉంటుంది?

డి. సువార్తికుడును, స్థానిక ప్రసంగీకుడును ఏమి ప్రసంగించాలి (2 తిమోతి 4:2)? సువార్తికులును, ఉపదేశకులును ఏమి చేసేలా పెద్దలు చూడాలి (అపొ. 20:27)?

## దేవుని యింటిని ఏలుట

**1. పెద్దలు ఏలువారా (1 థెస్స. 5:12; 1 తిమోతి 5:17)?**

ఎ. దేనితో వారు ఏలుబడి చేయాలి (రోమా 12:8)? అలా వారు ఏలేటప్పుడు, ప్రతి కార్యక్రమంలో సమయానికి ఉంటారా?

బి. వారు ఎలా ఏలుబడి చేయాలి (1 తిమోతి 5:17)?

సి. హెబ్రీ. 13:7 చదువు. ఏమి మాట్లాడుతూ వారు ఏలాలి?

డి. హెబ్రీ. 13:7లోని రెండు ఉప వాక్యాలను పరిశీలించు. పెద్దలు ఎలా ఏలుబడి చేయాలో అది బోధిస్తుంది?

ఇ. "సి, డి"లనుండి ఎక్కువ ప్రభావితంగా పెద్దలు ఎలా ఏలాలి?

## అనుభవశాలులైన పెద్దల హెచ్చరిక

**1. యజమానుని సేవలో అనుభవముగలవారెవరు (1 పేతురు 1:1; 5:1)?**

**2. తన తోటి పెద్దలను అతడు ఎందుకు హెచ్చరించువాడైయున్నాడు (1 పేతురు 5:1)?**

**3. పై విచారణ ఎలా జరిగించకూడదు (1 పేతురు 5:2బి, 3ఎ)? ఏ మూడు కార్యాలు జరిగించకూడదు?**

**4. పై విచారణ ఎలా జరిగించాలి (1 పేతురు 4:2ఎ, 3బి)?** పై విచారణ చేయడంలో ఎన్ని సంగతులు జరిగించబడ్డాయి (1 పేతురు 5:2ఎ, 3బి)?

ఎ. "పై విచారణ చేయుట" యొక్క బలమేమైయుంటుంది? పెద్దలు సంఘ కార్యక్రమములన్నిటి పై ఉండవలసిందేనా?

బి. వారే పనియంతా చేయాలా? లేక జ్ఞానయుక్తంగా జరిగేలా దాన్ని చూడాలా?

సి. ఉపదేశకులందరినుండి వారు ఏమి కోరవలసినవారైయున్నారు (1 తిమోతి 4:12)? ఏది విదితమైనదై ఉండాలి (తీతు 2:7బి, 8)?

**5. నమ్మకమైన పెద్దలకు ఏమి బహుకరింపబడుతుంది (1 పేతురు 5:4)?**

# 16

## సంఘము :

# పెద్దల పట్ల దాని సభ్యుల బాధ్యత

### గౌరవం

1. **పెద్దలతో తనకుండే సంపూర్ణ బాంధవ్యం ఒకడు ఎలా ఎరుగగలడు (2 తిమోతి 3:16, 17)?**
2. **సహోదరులను పౌలు దేనికొరకు విన్నవించుకొన్నాడు (1 థెస్స. 5:12)?**
   ఎ. పెద్దలను "ఎరుగుట" అంటే అర్థమేమి?
   గౌరవించడం, గుర్తించడం, రెట్టింపు సన్మానానికి పాత్రులుగా ఎంచడం.
   బి. వారు ఎలా అధికంగా గౌరవించబడాలి (1 థెస్స. 5:13)?
   (1) ఎందుకు వారిని మిక్కిలి ఘనంగా ఎంచాలి (1 థెస్స. 5:13)?
   (2) సభ్యులు పెద్దలను తేలికగా మాట్లాడవచ్చా లేక వారి ఉత్తరువును గౌరవించక ఉండవచ్చా?
3. **పెద్దల యెడల ఎల్లప్పుడు ఏలాటి మర్యాద కార్యములు జరిగించాలి (హెబ్రీ. 13:24)?**

### వారిచే పాలించబడుతుండండి

1. **మీ పై నాయకులుగా ఉన్నవారిని ఎలా తలంచాలి, కృతజ్ఞత కలిగియుండాలి (హెబ్రీ. 13:7).**
   ఎ. వారి విశ్వాసం ఎలా గౌరవించబడాలి (హెబ్రీ. 13:7)?
   బి. క్రీస్తు అంత అమోఘంగా ఎలా బోధించాడు (1 పేతురు 2:21)?
   సి. ఎంతవరకు పెద్దలు అనుసరించబడాలి (1 కొరింథీ. 11:1)?
2. **మీ పై నాయకుల యొక్క కోర్కెలకు, ఆజ్ఞలకు ఎలా లోబడాలి (హెబ్రీ. 13:17)?**
   అలా వారికి ఎందుకు లోబడియుండాలి (హెబ్రీ. 13:17)?
3. **"చిన్నలకు" పేతురు ఎలా హెచ్చరిక చేశాడు (1 పేతురు 5:5)?**

### ఆదరించబడి, ఘనపరచబడి, పోషింపబడాలి

1. **అన్ని వయస్సులవారి పట్ల సువార్తికుని మనోభావం ఎలా ఉండాలి (1 తిమోతి 5:1-3)?**
   ఈ కట్టుబాట్లు సువార్తికులకే పరిమితమా?
2. **పెద్దల యొక్క గౌరవం ఎలా కాపాడబడాలి (1 తిమోతి 5:19)?**
   ఎ. ఎవరిని గద్దించాలి? ఎలా? ఎందుకు (1 తిమోతి 5:20)?

బి. తీతు ఎలా బుద్ధి చెప్పవలసి ఉన్నాడు (తీతు 2:15)?

**3. "బాగుగా ఏలువారిని" ఎలాగు ఎంచాలి (1 తిమోతి 5:17)?**

ఎ. పెద్దలలో ఎవరికి ప్రత్యేకమైన సన్మానాన్ని యివ్వాలి (1 తిమోతి 5:17)? దీన్నిగూర్చి లేఖనం ఏమి చెప్తుతుంది (1 తిమోతి 5:18)?

బి. సరియైన పెద్దను సామర్థ్యం లేనివానిగా చేసేది ఏమి? తన మత సంబంధం కాని పని - వాక్యాన్ని అణచివేసే కొన్నింటిని పేర్కొనుము (మత్తయి 13:22).

సి. పెద్దలు పూర్తి సమయాన్ని పనికి యివ్వలేనప్పుడు, వారేమి చేయాలి? అలా చేయడానికి వారు పూర్తి సమయపు పనివారిని నియమించవచ్చా?

డి. సంఘం యొక్క పనిని దేవునికి అంగీకారంగా చేసేది ఏది? అది పెద్దల పర్యవేక్షణలో చేయబడునట్టు చూడాలి.

## ఆలోచింపవలసిన ప్రశ్నలు

**1. కాపరులు కాయాలంటే, మంద ఏమి చేయాలి?**

**2. పెద్దలు పై విచారణ చేయువారైతే, పై విచారణ చేయబడేవారు ఏమైయుంటారు?**

**3. పెద్దలు మందను మేపువారైతే, సభ్యులు ఏమి చేయవలసియుంటుంది?**

**4. పెద్దలు నడిపించువారైయుంటే, సభ్యులు చేయవలసిందేమి?**

**5. పెద్దలు పాలించువారైయుంటే, సభ్యులు ఏమి చేయాలి?**

**6. పెద్దలు మంద పట్ల ఉత్తరవాదత్వం గలవారైతే, సభ్యులు ఏమి చేయవలసి ఉంటుంది?**

**7. స్థానిక సంఘంవారిచే కాయబడక ఉంటే, పెద్దలు అలాగే నిలిచియుండవచ్చా?**

**8. స్థానిక సంఘంవారిచే పాలింపబడకుంటే, పెద్దలు పాలించగలరా?**

**9. తమచే పోషింపబడడానికి సంఘం నిరాకరిస్తే, పెద్దలు మందను మేపగలరా?**

**10. సంఘం వారికి లోబడక నిరాకరించితే, పెద్దలు నాయకులైయుండగలరా?**

**11. పై విచారణ చేయబడేవారు దానికి యిష్టపడకుంటే, పెద్దలు పాలించగలరా?**

**12. పెద్దలు పరిపూర్ణంగా దేనిలో రైటైయుంటారు?**

కావలి కాస్తు, మందను పై విచారణ చేస్తూ, సభ్యులకు ఆత్మ సంబంధమైన ఆహారం పెట్టుతూ, ఆదర్శమైనవారి ఉదాహరణలచే పాలించుతూ ఉండాలి.

ఎ. అక్రమంగా నడుచుకునేవారి పట్ల వారు ఎలా ప్రవర్తించాలి (1 థెస్స. 5:14ఎ)?

బి. అక్రమంగా నడుచుకునేవారు సరిచేయబడకుంటే, ఏమి చేయాలి (2 థెస్స. 3:6)?

సి. దైవికమైన ఆదేశాలను లక్ష్యపెట్టనివారి సంగతి ఏమి (2 థెస్స. 3:14)?